లక్ష్మీ మహాగణపతి ఆలయాన్ని దర్శించుకున్న చంద్రాపూర్ పీఠాధిపతి

సుభాష్‌నగర్, మే 24 : నగర శివారులోని బోర్గాం(పీ)లో ఉన్న లక్ష్మీ మహాగణపతి ఆలయాన్ని చంద్రాపూర్ అమ్మవారి ఆస్థాన పీఠాధిపతి గణేశ్ మహరాజ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకల గణాలకు అధిపతి, విఘ్నాలు తొలిగించే మహాగణపతి దర్శనం సకల శుభకరమని అన్నారు. ఆలయంలో పూజలు చేశారు. జూన్ 6 నుంచి 9వ తేదీ వరకు లక్ష్మీ మహాయాగంలో పాల్గొంటానని చెప్పారు. ఈనెల 26న సంకష్ట చతుర్థిని పురస్కరించుకొని ప్రత్యేకపూజలతో పాటు మహాయాగానికి సంబంధించిన సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అరుణ్‌కుమార్ శర్మ తెలిపారు.

పశువులకు వ్యాధి నివారణ టీకాలు

సిరికొండ, మే 24 : మండలంలోని పోత్నూర్‌లో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు రాకుండా గేదెలకు, ఆవులకు శుక్రవారం టీకాలు వేశారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి బాబూరావు, సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీశ్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్

రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్

సిరికొండ, మే 24 : వానకాలం సీజన్‌కు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని రూరల్ ఏడీఏ ప్రదీప్ కుమార్ అన్నారు. సిరికొండ మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు దుకాణాల డీలర్లతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నకిలీ విత్తనాలు విక్రయించవద్దని, నకిలీ విత్తనాలు అమ్మినా, ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు విక్రయించినా చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదును తప్పనిసరిగా అందజేయాలన్నారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మితే తమకు సమాచారం అందించాలని రైతులకు సూచించారు. సమావేశంలో ఏవో వెంకటేశ్, ఏఈవోలు, డీలర్లు పాల్గొన్నారు.

విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

కోటగిరి, మే 24: మండల కేంద్రంలోని పలు విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని దుకాణ యజమానులకు సూచించారు. దుకాణాల్లో విత్తనాలతోపాటు సంబంధించిన పత్రాలను పరిశీలించారు.

అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

మాట్లాడుతున్న ఎంపీపీ గౌతమీ సుమన్

మోర్తాడ్, మే 24: వివిధ శాఖల పురోగతి వివరాలను అధికారులు సమర్పించలేదని, సభలో ఏమి చర్చించాలని ఎంపీపీ గౌతమీసుమన్, ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం కమ్మర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు వివరాలు ముందస్తుగా ఇవ్వకపోవడం సరికాదని, ఇకముందు ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని ఎంపీడీవో రాజశ్రీనివాస్ అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో తరుచూ అంతరాయం కలుగుతోందని కారణమేమిటని కోఆప్షన్ సభ్యుడు పాషా అధికారులను ప్రశ్నించారు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఆయిల్ చోరీ కారణంగా ఈపరిస్థితి ఏర్పడుతోందని చెప్పారు. పదో తరగతిలో కమ్మర్‌పల్లి మండలంలో మంచి ఫలితాలు వచ్చాయని అందుకు ఎంఈవో ఆంధ్రయ్య, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారు. వచ్చే ఏడాది మరింత మంచి ఫలితాలు వచ్చేలా చూస్తామని ఎంఈవో తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ఐదేండ్లు తమకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రాజశ్రీనివాస్, సూపరింటెండెంట్ గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రైతులకు రసీదు ఇవ్వాలి

మోర్తాడ్‌లో ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ మల్లయ్య

మోర్తాడ్, మే24: ఫర్టిలైజర్ దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకూ రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని ఏడీఏ మల్లయ్య సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. డీలర్లు, రైతులకు పలు సూచనలు చేశారు. విత్తనాలు కొనుగోలు చేసే సయంలో రైతులు బిల్లులు అడిగి తీసుకోవాలని సూచించారు. బిల్లులు ఇవ్వని దుకాణాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిల్లుపై రైతు పేరు, తండ్రిపేరు, గ్రామం, మొబైల్‌నంబర్, విత్తన కంపెనీపేరు, లాట్ నంబర్, ఎన్ని సంచులు కొనుగోలు చేశారన్న వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. లూజ్ విత్తనాలు, లేబుల్ లేని విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తన సంచిపై తయారీదారు వివరాలు ఉన్నవో లేవో చూసుకోవాలని రైతులకు సూచించారు. డీలర్లు దుకాణం ఎదుట స్టాక్‌బోర్డును ఏర్పాటు చేయాలని, రోజు వారీగా స్టాక్‌ను రిజిస్టర్‌లో పొందుపరచాలని డీలర్లకు సూచించారు. ప్రతి ఫర్టిలైజర్ షాప్‌ను మండలకేంద్రంలో ఏవో, గ్రామాల్లో ఏఈవోలు రోజువారీగా తనిఖీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో లావణ్య, ఏఈవోలు పాల్గొన్నారు.

రుద్రూర్ మండలం అక్బర్‌నగర్ గ్రామంలో శుక్రవారం గ్రామపెద్దల సమక్షంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొనేందుకు చుట్టు పక్క మండలాల నుంచి మల్ల యోధులు తరలి వచ్చారు. – రుద్రూర్, మే24

జిల్లాకేంద్రంలోని నవ్యభారతి పాఠశాలలో ఆలిండియా ఇంటర్ ఇనిస్టిట్యూట్ క్యారమ్ టోర్నమెంట్ కొనసాగుతున్నది. రెండో రోజైన శుక్రవారం పోటీలు హోరాహోరీగా కొనసాగాయి. పోటీల్లో జాతీయస్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు. – కంఠేశ్వర్, మే 24

జక్రాన్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కుంచాల విమల

డిచ్‌పల్లి, మే 24 : జక్రాన్‌పల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కుంచాల విమలా రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయం, ఉద్యానశాఖ, రెవెన్యూ, పౌరసరఫరాలు, సాగునీటి పారుదల, వైద్యారోగ్యశాఖ, గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ, విద్యుత్, పశు పోషణ తదితర శాఖలతోపాటు ఉపాధి హామీ పనులపై సమీక్షించారు. అధికారులు వారు చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. సమావేశంలో ఎంపీడీవో సతీశ్‌కుమార్, ఎంపీవో యూసుఫ్, వైస్ ఎంపీపీ ముస్కు తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధితురాలికి సెల్‌ఫోన్ అందజేత

సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న ఎస్సై కృష్ణకుమార్

మోస్రా (చందూర్), మే 24 : మోస్రా మండల కేంద్రానికి చెందిన గంగామణి తన సెల్‌ఫోన్‌ను పదిరోజుల క్రితం పోగొట్టుకున్నది. వర్ని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన పోలీసులు సెల్‌ఫోన్‌ను గుర్తించారు. ఎస్సై కృష్ణకుమార్ బాధితురాలికి శుక్రవారం సెల్‌ఫోన్‌ను అందజేశారు.

తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌లాల్

ఖలీల్‌వాడి, మే 24 : తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌లాల్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లా కు చెందిన బానోత్ ప్రేమ్‌లాల్ కొన్నేండ్లుగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, ఆయన ప్రతిభను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌లాల్ రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో బారెడు పోచమ్మ పండుగ

రుద్రూర్, మే 24 : మండలంలోని చిక్కడ్‌పల్లి గ్రామంలో బారెడు పోచమ్మ పండుగను వీడీసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు డప్పువాయిద్యాల మధ్య భక్తిశ్రద్ధలతో పోచమ్మ ఆలయానికి తరలివెళ్లి బోనాలు, నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. ప్రతి ఏటా అమ్మవారికి పండుగ చేస్తామని గ్రామపెద్దలు తెలిపారు. పోచమ్మ ఆలయానికి ఇటీవల మరమ్మతులు చేపట్టి, ఆలయాన్ని అలంకరించి, పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు కుర్మ రాజు, సభ్యుడు సుదర్శన్‌గౌడ్, గ్రామపెద్దలు శివశంకర్ పటేల్, కర్రోళ్ల రాజయ్య, మచ్కూరి అశోక్, రాందాస్, మచ్కూరి రామ, జింక సాయిలు, గంగాధర్, శ్రావణ్, పరమేశ్ పాల్గొన్నారు.

బారెడు పోచమ్మ ఆలయం వద్ద భక్తుల సందడి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

బాన్సువాడ శాఖ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

లక్కీ బ్యాటరీస్ & ఇన్వర్టర్, మెయిన్ రోడ్, బాన్స్‌వాడ, యజమాని: మహమ్మద్ సలావుద్దీన్, తండ్రి యం.డి. షర్ఫొద్దీన్ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాన్స్‌వాడ శాఖకు బకాయి **31-01-2023** నాటికి **రూ. 10,89,661.75 (పది లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయల డెబ్బై అయిదు పైసలు మాత్రమే)** + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాన్స్‌వాడ శాఖ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన **12.06.2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రిజర్వు ధర **రూ. 15,30,000/-** మరియు బయానా డిపాజిట్: **రూ. 1,53,000/-**

రుణగ్రహీత: లక్కీ బ్యాటరీస్ & ఇన్వర్టర్, మెయిన్ రోడ్, బాన్స్‌వాడ, **యజమాని: మహమ్మద్ సలావుద్దీన్, తండ్రి యం.డి. షర్ఫొద్దీన్,** ఇం.నం. 2-2-55/1, ఇస్లాంపురా, బాన్స్‌వాడ. **హామీదారు: మహమ్మద్ నిజాముద్దీన్, తండ్రి: షర్ఫొద్దీన్,** ఇస్లాంపురా, బాన్స్‌వాడ.

న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు సబ్ జిల్లా బోధన్, నిజామాబాద్ జిల్లా, బోధన్ మండలం, నర్సాపూర్ గ్రామ శివారులో సర్వే నం. 833A కలిగిన భూమిలో గ్రీన్ పార్క్‌లో బ్లాక్ ''A''లో వున్న 225.07 చ.గజాలు/ 188.18 చ.మీటర్లు (సూపర్ బిల్టప్ ఏరియా-కార్పెట్ ఏరియా) విస్తీర్ణం, నం. 11 కలిగిన ఖాళీ ప్లాట్ స్థిరాస్తి. **సేల్ డీడ్ & వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు: సేల్ డీడ్ ప్రకారం:** ఉత్తరం: ఖాళీ ప్లాట్ నం. A-10, దక్షిణం: ఖాళీ ప్లాట్ నం. A-12, తూర్పు: ఖాళీ ప్లాట్ నం. 19, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్,

శ్రీ మహమ్మద్ సలావుద్దీన్, తండ్రి మహమ్మద్ షర్ఫొద్దీన్ వేరున బోధన్‌లో కలదు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in &** సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 23.05.2024 అధీకృత అధికారి

ప్రదేశం: బాన్స్‌వాడ

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

నిజామాబాద్-1 శాఖ
శివాజీ చౌక్, నాందేవ్‌వాడ
నిజామాబాద్, తెలంగాణ

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'', ''ఏది వుంటే అది'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా వివరాలు కూడా దిగువ తెలియజేయబడినవి:

1 **రుణగ్రహీత, సహ-దరఖాస్తుదారు మరియు హామీదారు పేరు మరియు చిరునామా: మెసర్స్ కె. బాషయ్య & కో,** ప్లాట్ నం. 41, డి.నం. 6-26-369 (కొత్త), శ్రద్ధానంద్ గంజ్ , నిజామాబాద్-503001. **శ్రీ కూన విశ్వనాథం తండ్రి కూన చిన్న బాషయ్య,** ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్-503001. **కూన రేవతి భర్త కూన వేణుగోపాల్,** ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్-503001. **కూన వేణుగోపాల్ తండ్రి కూన విశ్వనాథం,** ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్-503001. **కూన శ్రీజ తండ్రి వి.శేఖర్,** శ్రీ సాయి శివాని అపార్ట్‌మెంట్స్, డోర్ నం. 13-23-79, కొత్తపేట్ రోడ్, మాత లక్ష్మీనగర్, శ్రీ సాయి శివాని కాంప్లెక్స్, HUDA కాంప్లెక్స్, సరూర్‌నగర్, తెలంగాణ-500035. **కూన వంశీకృష్ణ తండ్రి కూన విశ్వనాథం,** శ్రీ సాయి శివాని అపార్ట్‌మెంట్స్, డోర్ నం. 13-23-79, కొత్తపేట్ రోడ్, మాత లక్ష్మీనగర్, శ్రీ సాయి శివాని కాంప్లెక్స్, HUDA కాంప్లెక్స్, సరూర్‌నగర్, తెలంగాణ-500035. **కూన చిన బాషయ్య తండ్రి కూన వెంకయ్య,** ఇం.నం. 6-8-222/8, నాందేవ్‌వాడ, నిజామాబాద్-503001.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకోవాల్సిన సెక్యూర్డ్ రుణం: 30.11.2022 నాటికి రూ. 15,57,053.34 మరియు దానిపై వడ్డీ, చార్జీలు.

విక్రయించబడుచున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

శ్రీమతి కూన రేవతి భర్త శ్రీ కూన వేణుగోపాల్ పేరున ఉన్న, నిజామాబాద్, బ్లాక్ నం. 26, వార్డ్ నం. 6, MPL No. 6-25-241/41 (పాత), 6-26-369(కొత్త), ప్లాట్ నం. 41 భాగం, హాల్, రెండు గోడౌన్లు, స్టోర్ రూం మరియు లాకర్ రూం కలిగిన మెజనైన్ ఫ్లోర్‌తో ఒక అంతస్తు కమర్షియల్ బిల్డింగ్ యావత్తు. **సరిహద్దులు:** ఉత్తరం: శ్రీమతి లభిశెట్టి రాధాబాయి ఆస్తి, దక్షిణం: శ్రీ ఓరుగంటి వెంకటేశం ఆస్తి, తూర్పు: 60 అ.వెడల్పు రోడ్, పశ్చిమం : 60 అ.వెడల్పు రోడ్.

రిజర్వు ధర: రూ. 22,50,000/- బయానా : రూ. 2,25,000/-

2 **రుణగ్రహీత, సహ-దరఖాస్తుదారు మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) మెసర్స్ రుక్మిణి హెచ్ మార్కెట్,** డి.నం. 5-6-501/2 & కొత్త నం. 5-6-5/A, 5-6-5 & 5-6-5/B, ద్వారకానగర్, హనుమ్మకొండ, నిజామాబాద్. **2) శ్రీమతి గట్టాల సంగీత భర్త గట్టాల విఠోబ,** ఇంటి నం. 3-3-325, గాయత్రి నగర్, గాయత్రి గడి దగ్గర, నిజామాబాద్. **3) జి. రుక్మిణి భర్త జి. విఠోబ,** ఇంటి నం. 3-3-325, గాయత్రి గడి దగ్గర, గాయత్రి నగర్, నిజామాబాద్. **4) జి. నవీన్ కుమార్ తండ్రి జి. పండిరినాథ్,** ఇంటి నం. 3-3-325, గాయత్రి నగర్, నిజామాబాద్.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకోవాలిసిన సెక్యూర్డ్ రుణం: 11-01-2024 నాటికి **రూ. 13,52,480.70 +** తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలు.

విక్రయించబడుచున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, ఫతేపూర్ గ్రామం, రిలయన్స్ పెట్రోల్ బంక్ వెనుక ఉన్న GPLP No. 21/2008 ప్రకారం సర్వే నం.లు 116/2 (భాగం), 117/3 (భాగం)లోని 366.66 చదరపు గజాల విస్తీర్ణపు నం. (6&21) గల రెండు (ఒకే సరిహద్దు లోపల ఆనుకొనివున్న, అవిచ్ఛిన్న మరియు ఒకదాని వెనుక ఒకటి ఉన్న) ఖాళీ ప్లాట్లు కలిగిన ఆస్తి మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 5 & ప్లాట్ నం.20, దక్షిణం: ప్లాట్ నం.7 & ప్లాట్ నం.22, తూర్పు: 27'-00'' వెడల్పు రోడ్డు, పశ్చిమం: 27'-00'' వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 12,50,000/- బయానా : రూ. 1,25,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఏవైనా తాకట్టు రుణభారాల వివరాలు: లేవు

ఇ-వేలం తేది & సమయం: 12.06.2024న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం.వరకు (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్ www.mstcecommerce.com

బయానా దాఖలు కొరకు చివర తేది: ఇ-వేలం ప్రారంభం రోజున లేదా ఆలోగా

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in** లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. తదుపరిగా కాగోరు బిడ్డర్లు పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి నియమ నిబంధనల కాపీని కూడా పొందవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

తేది: 23.05.2024 అధీకృత అధికారి,

ప్రదేశం: నిజామాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంక్షిప్తంగా..

- **మూడు ద్విచక్ర వాహనాల వేలం** ఆర్మూర్‌టౌన్, మే24: పట్టణంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో శుక్రవారం మూడు ద్విచక్ర వాహనాలకు వేలం నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్ తెలిపారు. సీఐ మాట్లాడుతూ వేలంలో పది మంది పాల్గొన్నారని, జీఎస్టీతో కలిసి మొత్తం 88,990 ధర వచ్చిందని తెలిపారు. వచ్చిన డబ్బులను ప్రభుత్వ ఖజానాలో జమచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.
- **ఇసుక వేలం -** భీమ్‌గల్, మే 24: మండలంలోని బడాభీమ్‌గల్‌లో వారం క్రితం పట్టుబడిన 10 ట్రాక్టర్ల ఇసుకకు శుక్రవారం వేలం నిర్వహించినట్లు తహసీల్దార్ శ్రీలత తెలిపారు. వేలంలో రూ.9 వేలు వచ్చినట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
- **ఆలయ నిర్మాణానికి విరాళం-** ముప్కాల్, మే 24: మండల కేంద్రంలో నిర్మిస్తున్న శుక్రవారం దేవీ అమ్మవారి ఆలయానికి గ్రామానికి చెందిన మంగళి ప్రశాంత్ శుక్రవారం రూ.10వేల 21 విరాళాన్ని ఆలయ అధ్యక్షుడు కంచు విజయ్‌కి అందించారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని ఆలయ అధ్యక్షుడు కోరారు.
- **బాధితుడికి ఫోన్ అందజేత -** బాల్కొండ, మే 24 : మండలంలోని వన్నెల్(బి) గ్రామానికి చెందిన రెంజర్ల రాజేశ్వర్ తన ఫోన్‌ను గత నెలలో పోగొట్టుకున్నాడు. పోలీస్‌స్టేషన్‌లో గతంలో ఫిర్యాదు ఇచ్చాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను వెతికారు. ఫోన్‌ను ఏఎస్సై శంకర్ శుక్రవారం బాధితుడికి అందజేశారు.
- **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం-** శక్కర్‌నగర్, మే 24: బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని ఎడపల్లి, పెగడపల్లి, ఊట్‌పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఇన్‌చార్జి ఏడీఈ బెనర్జీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్లలో మరమ్మతుల్లో భాగంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన వివరించారు.
- **నవీపేట మండలంలో..**నవీపేట, మే 24: స్థానిక 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ డివిజినల్ ఇంజినీర్(ఏడీఈ) జి.సుహాసిని, ఏఈ ప్రవీణ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవీపేట సబ్‌స్టేషన్ పరిధిలోని అబ్బాపూర్(ఎం), అభంగపట్నం, నవీపేట, ధర్మపూర్ తండా, స్టేషన్ ఏరియా, పోతంగల్, శివతండా, కమలాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మహాంతం, కమలాపూర్, రెడ్డిపారం, మోకన్‌పల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.
- **జిల్లాకేంద్రంలో..** ఖలీల్‌వాడి, మే 24 : జిల్లాకేంద్రంలోని డీ-6 సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీ తోట రాజశేఖర్ తెలిపారు. డెయిరీఫాం క్రాస్‌రోడ్, సతీశ్‌నగర్, ధర్మపురి హిల్స్, మదీనా ఈద్గా, సీఎం రోడ్, కెనాల్‌కట్ట, సాయి లక్ష్మీనగర్, చోటా గోశాల తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



జాన్కంపేట్ ప్రభుత్వ